# ఇస్లాం పేరు ఎత్తడానికి పాక్ కు అర్హత లేదు

**-చంపమని ఇస్లాం లో చెప్పలేదు**
**-కాజా మైనోద్దీన్ మైనారిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు**



**తెలంగాణ వీణ,అడ్డాకుల...**
అమాయకులను,చిన్న పిల్లలను,చంపమని ఇస్లాం మతంలో ఎక్కడ చెప్పలేదని అడ్డాకుల మండల మైనరిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాజ మైనోద్ధిన్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవాసులకు మద్దతుగా మనమందరము ఉండాలని పిలుపునిచ్చారు.పాకిస్తాన్ మాటిమాటికి జోకర్ల ప్రవర్తిస్తుందని,పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు. అమాయకులను చిన్నపిల్లలను చంపే పాకిస్తాన్ కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదని మండిపడ్డారు. అమ్మ కడుపులో నుండి ఈ భూమి మీద పడినప్పుడు చచ్చేవరకు ఈ భూమి మీదనే బ్రతకాలని పిలుపునిచ్చారు.ఉగ్రదాడి కి బాధ్యత వహించిన లస్కరే తోయిబా కి అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ పై అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. ఇక పోతే భారత వైమానిక దళాలు పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని 9 ఉగ్ర స్థావరాలపై ఎయిర్ స్ట్రైక్స్ నిర్వహించిన మరుసటి రోజు గురువారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన అన్ని పార్టీల సమావేశంలో ఓవైసీ పాల్గొనడం జరిగిందన్నారు. ఆపరేషన్ సిందూర్ ను విజయవంతంగా నిర్వహించిన భారత సైనిక దళాలకు, ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతున్నాను అని అన్నారు.అలాగే టీఆర్ఎఫ్ పై ఐక్యరాజ్యసమితి భద్రత మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రచారం ప్రారంభించాలని అమెరికా కూడా దీన్ని విదేశీ ఉగ్రవాద సంస్థగా గుర్తించాలని అన్నారు. కాశ్మీర్ ప్రజలను భారత్ కు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందని, పుంచ్ లో పౌరులు హత్యకు గురికావడం, ఉరి ప్రాంతంలో ప్రజలు తమ ఇల్లు కోల్పోవడం చాలా విచారకరమని అన్నారు. ఇలాంటి సమయంలో దేశానికి మొత్తం అండగా యుద్ధరంగంలో వీరోచితంగా పోరాడుతున్న భారత సైన్యానికి 140 కోట్ల భారతీయులకు అండగా ఉండాలన్నారు.పార్టీలకు విన్నపం ఏమిటంటే కలిసిమెలిసి ఉంటూ కష్ట కాలంలో దేశ సమగ్రతను కాపాడేసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీలకతీతంగా మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని, అడ్డాకుల మండల మైనారిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖాజా మైనొద్దీన్ ఒక్క ప్రకటనలో తెలిపారు.

# పేదింటి ఆడపడుచు వివాహానికి బిఎల్ఆర్ బ్రదర్స్ చిరుకానుక



**తెలంగాణ వీణ...**
పేదింటి ఆడపడుచుకు బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఆదివారం చిరుకానుకను అందించడం జరిగింది. మిర్యాలగూడ 25వ వార్డు సంతోష్ నగర్ కు చెందిన చాకలి నరసింహ పద్మ దంపతుల కుమార్తె మంజుల వివాహానికి 25 వ వార్డు ఇన్చార్జి గోదాల జానకి రామ్ రెడ్డి మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పేదింటి ఆడపడుచుకి కిరాణా సామాగ్రి 250 మందికి సరిపడా సరుకులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు సహాయం అందించడంలో బిఎల్ఆర్ బ్రదర్స్ ఎల్లప్పుడూ ముందుంటారని సమస్య ఏదైనా వెంటనే తెలుసుకొని సహాయం అందిస్తున్న బిఎల్ఆర్ బ్రదర్స్ కి పేదింటి ఆడపడుచు తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు. కాలనీలో పేదవారికి ఎలాంటి సమస్యలు మీకు తోడు నేనున్నాను అంటూ వెంటనే స్పందిస్తూ సహాయ సహకారాలు అందజేస్తున్న గోదాల జానకి రామ్ రెడ్డికి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెజ్జం నాగరాజు శ్రీనివాస్ రాథోడ్ దేప సైదిరెడ్డి బాలరాజు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# వేసవి క్రీడ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-క్రీడాకారులకు బిస్కెట్లు పంపిణీ చేసిన కూనపురి కవిత**



**తెలంగాణ వీణ,వలిగొండ :**
మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరం ఈనెల 1 నుండి ప్రారంభించారు ఈనెల 30 వరకు కొనసాగుతుంది ఈ శిక్షణ శిబిరాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని హైస్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ వారు కోరారు అంతేకాకుండా హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిరోజు క్రీడాకారులకు పండ్లు బిస్కెట్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు అదే విధంగా ఆదివారం తెలంగాణ ఉద్యమకారుడు బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పోరాడిన కునపురి రాములు 11వ వర్ధంతి సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ కునపురి కవిత ఆధ్వర్యంలో క్రీడాకారులకు బిస్కెట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాకారులు మానసికంగా ఉల్లాసంగా ఉండడానికి ఆటలు ఎంతో దోహదపడతాయని అన్నారు మరియు మంచిగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆమె కోరారు అదేవిధంగా మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ దాతలు ఎవరైనా ముందుకు వచ్చి వేసవి శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శులు పోలేపాక బిక్షపతి నాగేల్లి వల్లి ఉపాధ్యక్షులు మైసొల్ల శ్రీకాంత్ సభ్యులు ఎడవెల్లి అనీల్ గాడిపల్లి అశోక్ హై స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు గంధమల్ల స్వామి రాజ్ వేసవి శిక్షణ శిబిర ఇన్చార్జ్ పోలేపాక సాయికుమార్ మత్స్యగిరి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# మేడిపల్లిలో వెంకటేశ్వర స్వామి జాతర ఘనంగా నిర్వహించారు

**టీపీసీసీ డెలి గేట్ కల్వకుంట్ల సుజిత్ రావు**



**తెలంగాణ వీణ,జగిత్యాల...**
ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవం భక్తిశ్రద్ధలతో జరగుతోంది. స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొంటున్న ఈ జాతరలో ప్రజలతో మమేకమైన వేళలు గడిపేందుకు టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు స్వయంగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.నేరుగా భక్తులతో కలసి తిరుగుతూ ఆలయ పరిసరాల్లో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజల్లో ఆయన్ను చూసిన ఆనందం స్పష్టంగా కనిపించింది.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో పాటు స్వాములు మరియు కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతీ, కల్లెడ గంగాధర్, మామిడి రాజశేఖర్ రెడ్డి, ఇప్పపెల్లి గణేష్, గోపిడి నరేష్, బైండ్ల శ్రీకాంత్, తోగిటి నాగరాజు, వెంకటేష్, సల్మాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

# మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**డబ్బికార్ మల్లేష్**



**తెలంగాణ వీణ...**
కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో కార్మిక కర్షక రైతు కూలీ, వ్యవసాయ కూలీల, కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు కొత్త చట్టాలు తీసుకొస్తుందని దాని ద్వారా కార్మిక సంక్షేమం నిర్వీర్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు కొత్త చట్టాలతో కనీసం కార్మిక సంఘాలు పెట్టుకునే పరిస్థితి ఉండదని కార్మిక సంక్షేమం హక్కులు కాలరాస్తాయని చెప్పారు. కొత్త చట్టాలు రద్దు అయ్యేంతవరకు కార్మికుల ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, పాదూరి శశిధర్ రెడ్డి, కెవిపిఎస్ జిల్లా నాయకులు రెమీడల పరుశు రాములు, ఐద్వా జిల్లా నాయకురాలు గోవర్ధన, యూటీఎఫ్ నాయకులు బక్క శ్రీనివాస్ చారి, టప్రా జిల్లా నాయకులు వాడపల్లి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిల్లుట్ల సైదులు, రామారావు, సైదులు, కుఎన్ రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# విజేతలకు ట్రోఫీలను అందజేసిన ఎమ్మెల్యే వాకటి శ్రీహరి



**తెలంగాణ వీణ,మక్తల్:**
మక్తల్ నియోజకవర్గం ఆత్మకూరు మండలం మెట్లంపల్లి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్థాయి క్రికెట్ ప్రీమియర్ లీగ్ టెన్నిస్ బాల్ టోర్నమెంట్ లో విజయం సాధించిన విజేతలకు ప్రథమ స్థానం ఆరేపల్లి గ్రామం ద్వితీయ స్థానం దేవరపల్లి జట్లకు నగదు తో పాటు ట్రోఫీని అందజేసిన మక్తల్ నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు శ్రీ వాకిటి శ్రీహరి గారు అనంతరం మాట్లాడుతూ క్రికెట్ ఏ కాకుండా ఇతర ఏ ఆటల్లో నైనా మనం లోతుగా ఆలోచన చేసి ఉంటేనే విజయం సాధిస్తామని అన్నారు క్రీడల్లో రాణించాలనుకుంటే ఎలాంటి కులము వర్ణము భేదం ఉండదు కాబట్టి ప్రతి ఒక్క యువత యువకులు నిజంగా క్రీడల్లో రాణించాలని పట్టుదల ఉంటే వారి నైపుణ్యంతో ముందుకు సాగుతారని అన్నారు అదేవిధంగా ఇక్కడున్నటువంటి క్రీడాకారుల భవిష్యత్తులో క్రికెట్ ఒక్కటే కాకుండా మరి ఏవైనా క్రీడల్లో నైనా సరే ముందుకు వెళ్లాలని ఇక్కడున్న ప్రతి ఒక్క క్రీడాకారునికి నా వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని మీకు ఎల్లవేళలా తోడుగా ఉంటానని గౌరవ ఎమ్మెల్యే గారు అన్నారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేశ్వర్, రహమతుల్లా, తులసిరాజ్ యాదవ్ ,నల్గొండ శ్రీను, చెన్నయ్య సాగర్ ,గంగాధర్ గౌడ్ ,ఆనంద్ గౌడ్ ,రవికుమార్ , కల్లూరి గోవర్ధన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఎర్రగొల్ల కాంచన విఠల్ యాదవ్ పెళ్లి రోజు సందర్భంగా శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో 11116/- రూపాయలు విరాళం..





**తెలంగాణ వీణ/నాచారం:**
ఎర్రగొల్ల కాంచన విఠల్ యాదవ్ పెళ్లి రోజు సందర్భంగా మల్లాపూర్ లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో 11116/- రూపాయలు విరాళం అందజేశారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు..విఠల్ యాదవ్ ను ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు.వారిని ఘనంగా సన్మానించారు. నాచారం రాఘవేంద్ర నగర్ లోని శ్రీ సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన విఠల్ యాదవ్.. ఈ కార్యక్రమంలో దామోదర్ రెడ్డి, భూపతి అశోక్ కుమార్ రవీందర్ రెడ్డి యాదల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల వైద్యానికి భరోసా

సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి.



**తెలంగాణ వీణ,జహీరాబాద్:**
సీఎం ఆర్ ఎఫ్ పేదల వైద్యానికి భరోసా కల్పిస్తుందని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజు జహీరాబాద్ టౌన్ ఆదర్శనగర్ కాలనీ గెస్ట్ హౌస్ లో జహీరాబాద్ మండలం ఎం బస్వరాజ్ లబ్ధిదారునికి ఆయన తనయునికి తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలు డబ్బులు లేక కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్సలు తీసుకోవడానికి ఉన్న ఇబ్బందులు తొలగించి వారిని ఆదుకునేందుకు సీఎంఆర్ఎఫ్ తోడ్పాటు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ ముబిన్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, యూత్ న్యాల్కల్ మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్, రంగా అరుణ్, నాగు చౌహన్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జూగుంట్ల సుశీలమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన ఏసిపి సాంబరాజు .



**తెలంగాణ వీణ,కొణిజర్ల:**
పోస్టల్ డిపార్ట్మెంట్ ఎస్సీ ఎస్టీ యూనియన్ రాష్ట్ర నాయకులు జోగుంట్ల శ్రీనివాసరావు మాతృ మూర్తి జూగుంట్ల సుశీలమ్మ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసినదే. ఆదివారం స్వర్గీయ జూగుంట్ల సుశీలమ్మ దశదిన కార్యక్రమం సకినివీడు గ్రామంలో వారి స్వగ్రాహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎసిపి సాంబరాజు ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఎం బాబురావు పాటు పలువురు ప్రముఖులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని సంతాపాన్ని వ్యక్తపరిచి మనోధర్యాన్ని కల్పించారు. అదేవిధంగా హైదరాబాద్ ఏసిపి విష్ణుమూర్తి, ప్రముఖుల వెంకటరత్నం చిలక బత్తిని కనకయ్య జూగుంట్ల అన్నపూర్ణ జూగుంట్ల ప్రభాకర్ రావు బంధువులు మిత్రులు స్నేహితులు తదితరులు పాల్గొని వారికి నివాళులర్పించారు.

## అందాల పోటీలతో ప్రజాధనం దుర్వినియోగం

-గొంగిడి మహేందర్ రెడ్డి



**తెలంగాణ వీణ,యాదాద్రి భువనగిరి:**
జిల్లా బ్యూరో గుండాల మండలం, పెద్ద పడి శాల గ్రామానికి చెందిన గడ్డం దుర్గయ్య మాజీ సర్పంచ్ కుమారుడు గడ్డం ప్రశాంత్ వివాహానికి మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు తరువాత ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు పూర్తయినప్పటికీ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు ఏమీ చేయడం లేదన్నారు. 420 వాగ్దానాలు చేసి వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. పెంచుతామన్న పెన్షన్లు, ఇస్తామన్న మహాలక్ష్మి పథకం కింద 2500 రూపాయలు ఎటుపోయాయన్నారు. రెండు లక్షల వరకు రుణమాఫీ అని చెప్పి 50% మాత్రమే పూర్తి చేశారన్నారు. కళ్యాణ లక్ష్మి కింద ఇస్తామన్న తులం బంగారం ఏమైందన్నారు. మాజీ ఎమ్మెల్యే సునీత ఆలేరు నుండి గుండాల వరకు రోడ్డు నిర్మాణం చేశారన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం లేదన్నారు. అందాల పోటీలు ఎందుకు, దాని వల్ల ఉపయోగం ఏంటి అని అట్టి కోట్ల రూపాయలను ప్రజా, రైతు సంక్షేమానికి ఉపయోగించాలని అన్నారు. ప్రజలసొమ్మును దుర్వినియోగం చేస్తున్నారు, ప్రజలను మోసం చేసుడు ప్రభుత్వానికి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పురుగుల మచ్చగిరి, కునగల్లగణేష్, కందుకూరిచందు, కునగల్ల ప్రశాంత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని మండలాల గిరిజన ఆదివాసుల కు మూడు రోజులపాటు శిక్షణ

**తెలంగాణ వీణ,జన్నారం:**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని మండలాల నుంచి ముగ్గురు చొప్పున గిరిజన, ఆదివాసీల కాంగ్రెస్ ప్రతినిధులకు మూడు రోజులు నిర్వహించే శిక్షణా తరగతుల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఎఐసిసి కన్వీనర్ రాహుల్ బల్ అన్నారు. ఆదివారం జన్నారం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్ లో ఏర్పాటుచేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ బునియాది కార్యకర్తల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం దేశ సరిహద్దు పాకిస్తాన్ యుద్ధంలో అమరుడైన జవాన్ మురళి నాయక్ త్యాగం మరువలేనిదని అయన్నారు. జ్యోతి ప్రజ్వలన గావించి నేతలు ముందుగా దేశం కోసం పాకిస్తాన్ తో పోరాడి వీరమరణం పొందిన జవాన్లకు నేతలు నివాళులు అర్పించారు. నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజన ఆదివాసీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఆదివాసి నాయకత్వాన్ని పెంచడానికి శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని వారు అన్నారు. దేశవ్యాప్తంగా గిరిజన, ఆదివాసీలను రాజకీయ, కాంగ్రెస్ పార్టీలో ఆదివాసి నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి ఏఐసిసి నిర్ణయించిందని వారు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఆదివాసిగూడలో గిరిజనులను విద్యపరంగా చైతన్య పరుస్తూ ముందుకు రావాలని ఆదివాసులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నమన్నారు. ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వేడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ కేంద్రంలో ఆదివాసుల కోసం పలు చట్టాలను అమలు




చేసిందన్నారు. జల్, జంగిల్, జమీన్ నినాదానికి కాంగ్రెస్ పార్టీ ఆదివాసుల హక్కుల అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని వారు తెలిపారు. రాహూల్ గాంధీ జెల్ జంగిల్ నినాదాలతో పాదయాత్ర కూడా చేశారని ఎమ్మెల్యే తెలిపారు. ఆదివాసులు చైతన్యవంతులై రాజకీయంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ శిక్షణ క్లాసులకు జరుపుతుందన్నారు. ఆదివాసి గిరిజన ప్రజల వెనుకబడి ఉన్నారన్నారు. ఆదివాసుల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వం పథకాలను ఆదివాసులు వినియోగించుకోవాలన్నారు. అధికారంలో ఉన్నప్పుడే పీసా చట్టం వచ్చిందని, గిరిజన, ఆదివాసీల హక్కులకోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ అత్రం సుగుణక్క, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర జీసీసీ చైర్మన్ కోట్నాక తిరుపతి, ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే అజ్మీర రేఖనాయక్, జన్నారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముజఫర్ అలీ ఖాన్, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, పట్టణ అధ్యక్షుడు దుమాల్ల రమేష్, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దాసరి గణేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, పొనకల్ పిఎసిఎస్ చైర్మన్ అల్లం రవి, పార్టీ సీనియర్ నేతలు గుర్రం మోహన్ రెడ్డి, సయ్యద్ ఇసాక్, నందునాయక్, ఎన్ఎస్ యుఐ రాష్ట్ర నాయకుడు సోహెల్ షా, మామిడిపల్లి ఇందయ్య, ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## నకిరేకల్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలుగా ఏర్పుల రేణుక



**తెలంగాణ వీణ,నకిరేకల్:**
యాదవ విద్యావంతుల వేదిక నకిరేకల్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలుగా నకిరేకల్ పట్టణానికి చెందిన ఏర్పుల రేణుకను నియమిస్తూ ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు బెల్లి నాగరాజు యాదవ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలోని యాదవ మహిళలను తమ హక్కుల సాధన కోసం చైతన్యం చేయడంలో ముందుంటానన్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన సంఘం రాష్ట్ర కార్యదర్శి చీర పంకజ్, యాదవ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొబ్బల గోపాలకృష్ణ, విద్యావంతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ దూదిమెట్ల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఉదయశ్రీకి మున్నూరు కాపు సంఘం తనికెళ్ళ భారత కమ్యూనిస్టు పార్టీ వారిచే ఘనమైన సన్మానం.



**తెలంగాణ వీణ,కొనిజర్ల:**
మున్నూరు కాపు సంఘం తనికెళ్ల భారత కమ్యూనిస్టు పార్టీ వారిచే ఉదయశ్రీని ఘనంగా సన్మానించారు. ఈరోజు తనికెళ్లలో ఉదయశ్రీకి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 470 మార్కులు గాను 467 మార్కులు సాధించి స్టేట్ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం నాయకులు యాస శివ కృష్ణ లేడిపోయిన గోపాలరావు తొగరు సత్యంధర్, సిపిఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి యాస వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు పివి రావు ఉపాధ్యాయ నాయకులు గడల భాస్కరరావు, పెనం పుల్లయ్య బాస నాగరాజు పొట్లపల్లి సీతారాములు పొట్లపల్లి నరసింహారావు బానోతు రామయ్య పసుమర్తి శంకర్రావు, పెదమల్ల రత్తమయ్య సభ్యులు పాల్గొని ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గోపాలరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని పదోతరగతిలో మంచి మార్కులు సాధించి, అదేవిధంగా ఇంటర్మీడియట్ లో కూడా మంచి మార్కులు సాధించిన ఉదయశ్రీ కి, వారి తండ్రి గారు కొత్తపల్లి వీరభద్రం గారికి స్వీట్లు పంచి ఆనందాన్ని వ్యక్తపరిచారు.

## నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ.



**తెలంగాణ వీణ,క్యాతనపల్లి :**
క్యాతనపల్లి మున్సిపాలిటీలో నివాసం ఉంటూ ఇళ్ళు గడవలేని నిరుపేద కుటుంబాలకు పట్టణానికి చెందిన సింగరేణి రిటైర్ ఉద్యోగి,జంతు ప్రేమిక సంఘం వ్యవస్థాపక అద్యక్షుడు బాబురావు, కోల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణానికి చెందిన మీసాల సతీష్ కుమార్ నిరుపేదలకు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు నెలలుగా నిరుపేదల ఆకలినీ తీర్చడానికి తన సోదరుడు సహకారంతో పాటు స్నేహితులతో కలిసి నిత్యవసర సరుకులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. నిస్సహాయ పరిస్థితులో ఎవరైనా ఉన్నట్లైతే తన దృష్టికి తీసుకొస్తే ఎల్లపుడు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. పేదల నిత్యవసర సరుకుల సహాయానికి సహకరించిన మీసాల కళ్యాణ్ కుమార్, ఎన్.సంతోష్ రెడ్డి, వై.హరీష్ రెడ్డి, ఎం.రోహిత్ రెడ్డి, కె.సత్య వెంకట్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## చెర్వుపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీ

**తెలంగాణ వీణ,మాడుగులపల్లి**



మాడ్గులపల్లి మండల పరిధిలోని చెర్వుపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మామిడి నాగయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న సుమారు 40 మందికి కార్డులు పంపిణి కార్యక్రమం లో నల్గొండ నియోజకవర్గం ఇంచార్జి యల్ వి యాదవ్ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు షేక్ రసూల్ ముఖ్య అతిధిగా పాల్గొని పంపిణీ చేశారు. అనంతరం ఇన్చార్జి ఎల్వి యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి ఎన్టీఆర్ బడుగు బలహీన దళిత వర్గాల అభివృద్ధి కోసం వారి రాజకీయ సామజిక అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసారని నేడు చంద్రబాబు నాయుడు యువతను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి భవిష్యత్ లో భారతదేశంను అగ్రగామిగా నిలిపేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు తెలంగాణ రాష్ట్రము లో తెలుగుదేశం పార్టీని అధికారం లోకి తేవాల్సిన భాద్యత ప్రతి ఒక్క కార్యకర్త మీద ఉందని అందుకోసం మనం నిరంతరం కృషి చేయాలనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో తిప్పర్తి మండల నాయకులు నూకల గోవర్ధన్ నాయకులు మామిడి నాగయ్య, గోసుల పర్వతాలు, వేముల నాగరాజు, పాల్వాయి రామకృష్ణ, వేముల భద్రకాళి, మామిడి కళ్యాణి, రేముడాల నాగేందర్, వెంకన్న, మద్రి బుచ్చాలు, సునీత, ఎల్లమ్మ, తళ్లమళ్ళరమేష్, తళ్లమళ్ళ విజయ్, ఆలంపల్లి భవాని, మురళి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు

